31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 13 మార్చి 2026 | పేజీలు : 8

# ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తాం

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 12 :** గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. గురువారం ధర్మపురి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఆశ వర్కర్లు కలిసి వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ తెలంగాణ లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతు న్నారని, ఇందులో భాగంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు ప్రజలకు మెరు గైన సేవలు అందించాలని సూచించారు. ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

# ఈద్ సమీపిస్తున్న అందని ఈద్ తోఫాలు




- గిఫ్ట్ ప్యాక్‌లు
- ఇఫ్తార్ పార్టీలకు దిక్కేలేదు
- కార్యాలయాల్లో మగ్గుతున్న గిఫ్ట్స్ ప్యాక్‌లు
- విందుల ఏర్పాట్లలో గ్రూపులు

–చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 12 : ప్రతిఏటా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మైనార్టీ శాఖ ద్వారా చేపడుతున్న రంజాన్ గిఫ్ట్ ప్యాక్ పంపిణీ, ఇఫ్తార్ పార్టీలపై పాలన యంత్రాంగం రంజాన్ పండుగ సమీపిస్తున్న ఇంత వరకు ఏలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల మైనార్టీ వర్గాల్లో ప్రభుత్వం తీరుపై విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వెనుకబడిన ముస్లింల కోసం గిఫ్ట్ ప్యాక్ 1 చీర, 1చూడీదార్, 1 కుర్తా పైజామా అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 4న ఈద్ తోఫా కార్యక్రమాన్ని ప్రారంభించగా, రూ.2 కోట్ల 66లక్షల రాష్ట్రంలో ఈ పథకం అమలులోకి వచ్చింది. అయితే జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల కోసం ఒక్కో నియోజకవర్గానికి సుమారుగా 4వేలకు పైగా గిఫ్ట్ ప్యాక్లు అవసరం ఉండగా, ఈ ఏడాది వాటిలో సగం కేటాయించినట్లు, జిల్లాలోని నియోజకవర్గాల్లో ఈద్ తోఫాలను మైనార్టీలకు అందించాల్సి ఉండగా ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయ లోపంతో ప్రభుత్వ గోదాంలో ఈద్ తోఫాలు మగ్గుతున్నాయి. మరో వారం రోజుల్లో రంజాన్ పండుగ ఉన్న నేపథ్యంలో ఇప్పటికి రంజాన్ –2లో



### పేదింటి కలను సాకారం చేయడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**చురకలు విలేఖరి, పెగడపల్లి, మార్చి 12 :** పేదింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ధర్మపురి నియోజకవర్గంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామానికి చెందిన సాయిల్ల సూరమ్మ - ముని కి మంజూరైన ఇందిరమ్మ ఇళు ్లను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... ధర్మపురి నియోజకవర్గంలో మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కొన్ని సాంకేతిక సమస్యలతో పలువురు –2లో

### నేరాల నివారణతో పాటు

# నేరాలను త్వరితగతిన ఛేదించాలి

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 12:** సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్లో ఆయన పోలీస్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. గత నెలలో నమోదైన నేరాలపై సమగ్రంగా చర్చించిన ఎస్పీ, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి వాటి సంఖ్యను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జిషీట్లు . సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి నాణ్యమైన, సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని పేర్కొన్నారు. సివిల్ మరియు భూ వివాదాలపై అనుసరించాల్సిన ప్రామాణిక విధానాలు (ఎస్ఓపి) పై పోలీస్ అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై నమోదైన పెండింగ్ కేసులను వేగంగా –2లో

### అభివృద్ధిలో కార్పొరేటర్లు,

# కౌన్సిలర్ల పాత్ర కీలకం

### కలెక్టర్ చిత్రా మిశ్రా



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 12 :** నగరం పట్టణాల అభి వృద్ధిలో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పాత్ర కీలకమని, అందరం కలిసికట్టుగా జిల్లాను అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుదామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన-ప్రగతి ప్రణా ళిక" 99రోజుల కార్యాచరణలో భాగంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్పొ రేటర్లు, కౌన్సిలర్లకు కలెక్టరేట్ ఆడిటోరి యంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పలు అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ శాఖలు ప్రజల కోసం అందించే సేవా కార్యక్రమాలు, పథకాల గురించి పి.పి.టి ద్వారా వివరించారు. మున్సిపల్ చట్టాలు, మున్సిపాలిటీలోని వివిధ విభాగాలు నిర్వహించే కార్యక్రమాలు, అధికారులు, సిబ్బంది విధులు, బాధ్యతలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా –2లో

## భవన నిర్మాణ కార్మికులకు ...

**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 12 :** కోరుట్ల పట్టణంలో భవన నిర్మాణ కార్మికులకు ప్రధాన మంత్రి శ్రమయోగి మాన్ ధన్ పథకం  దీూజ కార్డు పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు మెట్పల్లి లేబర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సహాయ కార్మిక అధికారి కృష్ణసాగర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి కార్మికులకు వివిధ సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా కృష్ణసాగర్ నిర్మాణ పనులు జరుగుతున్న సైట్‌ను సందర్శించి కార్మికులతో మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను వివరించి ప్రతి నిర్మాణ కార్మికుడు తప్పనిసరిగా దీూజ కార్డు పొందాలని సూచించారు అనంతరం సీఎస్‌సీ సెంటర్‌ను సందర్శించి ప్రధాన మంత్రి శ్రమయోగి మాన్ ధన్ పథకం గురించి అవగాహన కల్పించారు అసంఘటిత రంగ కార్మికులు ఈ పథకంలో నమోదు చేసుకొని భవిష్యత్తులో పెన్షన్ వంటి ప్రయోజనాలు పొందాలని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సమీర్ కాంగ్రెసు నాయకులు చెన్న శ్రీనివాస్‌తో పాటు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## పేదింటి కలను సాకారం చేయడమే

**మొదటి పేజీ తరువాయి....** లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు రావడం లేదని, సాంకేతిక సమస్యలు పరిష్కరించి అందరికీ బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులో  మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే ఏప్రిల్ మాసంలో మరికొంత మంది అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. అంతకు ముందు నంచర్ల గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయంలో కళ్యాణ మండప నిర్మాణంతో పాటు వంటశాల నిర్మాణానికి నెల రోజుల్లో నిధులు మంజూరుకి తన వంతుగా సహకరిస్తానని మంత్రి తెలిపారు. పురాతన  ఆలయానికి భక్తులు రావడానికి నంచర్లకు కావలసిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, నంచర్ల గ్రామ ఉప సర్పంచ్ ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోలి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణు, దీకొండ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈద్ సమీపిస్తున్న

**మొదటి పేజీ తరువాయి....** గిఫ్ట్ ప్యాక్లను ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీకి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. దారిద్రరేఖకు దిగువు ఉన్న మైనార్టీలు ప్రభుత్వం ప్రకటించిన రంజాన్ తోఫా కోసం కార్యాలయాల, ప్రజాప్రతినిధుల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 813 మసీదుల్లో ఇఫ్తార్ విందుల నిర్వహణకు నిధులు విడుదల చేయగా, మరో వారం రోజుల్లో పవిత్ర రంజాన్ నెల ముగియనున్న నేపథ్యంలో ఇఫ్తార్ విందుల నిర్వహణకు ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు చేపట్టకపోవడం పట్ల పలువురు విమర్శలు వ్యక్తం చేశారు.

**విందుల ఏర్పాట్లలో గ్రూపులు....**

ఇఫ్తార్ పార్టీల ఏర్పాటు ప్రభుత్వ అధికారులు, మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించల్సి ఉండగా ప్రజాప్రతినిధులు తమ అనుచరులకు పార్టీల బాధ్యతలు అప్పగించాలని హుకుం జారీ చేయడం తో అధికారులు నిధులు డ్రా చేసి ప్రజాప్రతినిధులు సూచించిన వారికే అప్పగిస్తుండటంతో విమర్శలు వస్తున్నాయి.

## అభివృద్ధిలో కార్పొరేటర్లు,

**మొదటి పేజీ తరువాయి....** గిఫ్ట్స్ మాట్లాడుతూ కార్పొరేటర్లు, వార్డు సభ్యులు ఎంత బాధ్యతగా ఉంటే ఆ పట్టణాలు అంతలా అభివృద్ధి చెందుతాయని అన్నారు. వివిధ విభాగాల ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ వార్డు స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలకు, సమస్యల పరిష్కారానికి ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. నిత్యం శానిటేషన్ విధానం పర్యవేక్షించాలని, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వార్డులను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల ఎదురుగానే పరిష్కారం కావాలని ఉద్దేశంతో మున్సిపాలిటీల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, దరఖాస్తుల పరిష్కారం చురుగ్గా సాగుతోందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు పాలుపంచుకుంటూ అంతిమంగా ప్రజా సేవే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు పౌరుల సేవలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అవినీతి రహిత పాలనతో ఆదర్శంగా నిలవాలని సూచించారు. మున్సిపల్ చట్టాలపై అవగాహన పెంచుకొని ప్రజలకు సేవలు అందించాలని అన్నారు.

# నేరాలను త్వరితగతిన ఛేదించాలి...

మొదటి పేజీ తరువాయి...

పరిష్కరించి బాధితులకు డబ్బులు తిరిగి అందేలా బ్యాంకు ఖాతాలను డీ-ఫ్రీజ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే నేషనల్ లోక్ అదాలత్ సందర్భంగా పరిష్కరించగల కేసులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో వివిధ కేటగిరీలలో ఉన్న హిస్టరీ షీట్లను సమీక్షించి నేరస్తుల కదలికలపై నిఘా పెంచాలని సూచించారు. అలాగే జిల్లాల మరియు రాష్ట్ర సరిహద్దుల నుంచి వచ్చే గంజాయి సరఫరా మార్గాలను గుర్తించి కీలక వ్యక్తులపై కేసులు నమోదు చేసి రవాణాను కట్టడి చేయాలని ఆదేశించారు. దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్ను మరింత అప్రమత్తంగా నిర్వహించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజులలో పోలీస్ శాఖ తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రణాళికను చేపట్టిందని తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, నేరాలను నియంత్రించడం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం, రోడ్డు భద్రతా చర్యలను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఇటీవల జరిగిన మహాశివరాత్రి, ధర్మపురి బ్రహ్మోత్సవాలు, పెద్దపూర్ జాతర వేడుకలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ఎస్పీ తెలిపారు. అదే స్ఫూర్తితో రానున్న రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఉత్సవాలను కూడా ప్రణాళిక ప్రకారం శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎక్కడా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అన్ని స్థాయిల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత

**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 12:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ కేంద్రంలోని శ్మశానవాటిక డంపింగ్ యార్డ్ పట్టణంలోని పారిశుధ్య పరిస్థితులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపర్చాలని తెలిపారు చెత్తను సమయానికి సేకరించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెత్త నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా



అమలు చేయాలని పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కలెక్టర్ చెత్త వేరు చేసే ప్రక్రియ చెత్త నిర్వహణ విధానం పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై అధికారులతో చర్చించారు చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహిస్తూ పరిసర ప్రాంతాల్లో దుర్వాసన కాలుష్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడుతూ పర్యావరణానికి హాని కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం కోరుట్ల పట్టణంలోని శ్మశానవాటికను సందర్శించి అక్కడి నీటి సౌకర్యం విద్యుత్ దీపాలు పరిసరాల పరిశుభ్రత అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు ప్రజలు ఉపయోగించే ప్రదేశం కావడంతో అవసరమైన సదుపాయాలను మెరుగుపర్చాలని శ్మశానవాటికలో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం లక్ష్యాలను సాధించేందుకు పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మున్సిపల్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 8 గంటల్లోనే కరీంనగర్ నుంచి...

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 12 :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ "అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరిట ఈనెల 14న జరపతలపెట్టిన  "మహా పాదయాత్ర"కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కరీంనగర్ లో రేపు 38 నుండి 40 డిగ్రీల సెల్సియస్ మేరకు వాతావరణం వేడి ఉండబోతున్నట్లు వాతావరణ శాఖ చెబుతున్నప్పటికీ.....అవేవీ లెక్క చేయకుండా 8 గంటల్లో  ఏకబిగిన 40 కి.మీల మేరకు కాలినడకన కొండగట్టుకు చేరుకునేందుకు బండి సంజయ్ సిద్ధమయ్యారు. పాదయాత్ర పొడవునా కొండగట్టుకు నడిచే వెళ్లే భక్తులకు ఇబ్బంది లేకుండా మంచి నీళ్లు, మజ్జిగ, పులిహోర సహా అన్ని ఏర్పాట్లు చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, భక్త మండళ్లు ముందుకు వచ్చాయి. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నాయి.మరోవైపు మేము సైతం అంటూ రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు కరీంనగర్ బాట పట్టేందుకు సమాయత్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా "అంజన్న ఆశీర్వాద యాత్ర" సజావుగా సాగేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై ఈరోజు (గురువారం) సాయంత్రం కరీంనగర్ లో బీజేపీ నాయకులు సమావేశమయ్యారు.బీజేపీ  సీనియర్ నేత డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల ఇంఛార్జీ భండారి శాంతికుమార్, మోహన్ రెడ్డి, ఆయా జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపీ, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాదయాత్ర జరిగే ప్రాంతాల్లో పర్యటించారు. కొండగట్టు వద్దకు వెళ్లి ఏర్పాట్లను  పరిశీలించారు.మరోవైపు "అంజన్న ఆశీర్వాద యాత్ర"కు స్వాగతం పలికేందుకు బీజేపీ శ్రేణులు సమాయత్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కరీంనగర్ నుండి కొండగట్టు వరకు అడగడుగునా బండి సంజయ్ కు మంగళహారతులు, పూల జల్లులు, వీర తిలకంతో స్వాగతం పలికేందుకు ఆయా ప్రాంతాల ప్రజలు, మహిళలు, కాషాయ సైనికులు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ నుండి కొండగట్టు వరకు పెద్ద ఎత్తున అలంకరణ చేసే పనిలో కాషాయ శ్రేణులు నిమగ్నమయ్యాయి. ప్రధానంగా 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు జరుగుతున్నందున.... పాదయాత్ర సందర్భంలో రోడ్డుపై ట్రాఫిక్ జాం కాకుండా క్రమశిక్షణతో నడుస్తూ అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కాషాయ శ్రేణులను కోరారు. అదే సమయంలో పాదయాత్రలో పాల్గొనే వారంతా ఈ14న శనివారం ఉదయం 6 గంటలకే మహాశక్తి ఆలయానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా ఆధ్యాత్మిక భావన పెంపొందించేలా భక్తి పాటలు, డీజే సౌండ్, డప్పు సప్పుళ్లతో నభూతో నభవిష్యత్ అనేలా "అంజన్న ఆశీర్వాద యాత్ర"ను విజయవంతం చేయాలని బండి సంజయ్ కుమార్ కోరారు.అంజన్న ఆశీర్వాద యాత్రలో పాల్గొనే వారందరికీ  ఆద్యంతం ఇబ్బందుల్లేకుండా  భోజన, ఇతర త్రా సౌకర్యాలు కల్పించేందుకు భక్తమండళ్లు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చాయి.

**పాదయాత్ర ప్రారంభమయ్యేదిలా....**

14న ఉదయం 6 గంటలకు కరీంనగర్ లోని  మహాశక్తి ఆలయం వద్దకు బండి సంజయ్ చేరుకుంటారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడికి చేరుకున్న కార్యకర్తలతో కలిసి కొండగట్టుకు కాలినడకన బయలుదేరుతారు. కొత్తపల్లిలో స్థానిక కార్పొరేటర్లు వాసాల రమేశ్, వేముల కవిత చంద్రశేఖర్, హరిప్రసాద్ పాదయాత్రకు ఘన స్వాగతం పలుకుతారు. అక్కడి నుండి రామడుగు, వెదిర, కురిక్యాల మీదుగా గంగాధర చేరుకుంటారు. అక్కడే స్థానిక వీఏఎస్ ఫంక్షన్ హాలులో కాసేపు సేద తీరుతారు. కార్యకర్తలంతా అక్కడే మధ్యాహ్నం భోజనం చేస్తారు. అనంతరం వెంకటయ్యపల్లి, పూడూరు, దొంగలమర్రి, మీదుగా కొండగట్టు ఘాట్ రోడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుండి నేరుగా అంజన్న ఆలయం వద్దకు వెళ్లి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు.

# ఈ స్టోర్ విధానం ద్వారా పనులు వేగవంతం

**-టిజి ఎన్పిడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 12 :** వినియోగదారులకు, రైతులకు సేవలలో వేగాన్ని,పారదర్శకతను పెంచుతూ, క్షేత్రస్థాయిలో పనులను సులువుగా చేయడానికి ఈ స్టోర్ విధానం ఉపయోగపడుతుందని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం తెలిపారు.గురువారం ఆయన మాట్లాడుతూ ఈ విధానం ద్వారా అవసరమైన విద్యుత్ సామగ్రిని ముందుగానే ఆన్లైన్లో రిజర్వ్ చేసుకునే సౌకర్యం కల్పించబడిందని,అధికారులు తమకు అవసరమైన మెటీరియల్ను కంప్యూటర్ లేదా మొబైల్ ద్వారా సిస్టమ్లో నమోదు చేసి,ఈ స్టోర్స్ నుండి తీసుకుని వెంటనే పనులను ప్రారంభించే అవకాశం ఏర్పడిందన్నారు.ఇంతకు ముందు మెటీరియల్ పొందడానికి పలు దశల పేపర్ ప్రక్రియలు పూర్తి చేయాల్సి వచ్చేదని, ఇప్పుడు పేపర్స్ విధానంలో ఆన్లైన్ ద్వారా మెటీరియల్ బుక్చేసి, అవసరమైనప్పుడు డ్రా చేసుకునే సౌకర్యం అందుబాటులోకి రావడంతో సమయం ఆదా అవుతుందని ఎస్ఈ వివరించారు.ఈ విధానం వల్ల క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న ఏఈలు, ఏఈఈలు,లైన్మెన్లు ఇతర సిబ్బందికి మెటీరియల్ పొందడం చాల సులభతరం అవుతుందని పేర్కొన్నారు.ప్రత్యేకంగా రైతులకు విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్ఫార్మర్ మార్పులు,లైన్ మరమ్మత్తులు వంటి పనులను త్వరగా పూర్తి చేయడానికి ఈ విధానం ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. అవసరమైన మెటీరియల్ ఆలస్యం కాకుండా వెంటనే అందుబాటు లో ఉండటం వల్ల పనులు వేగంగా జరిగి వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించగలుగుతున్నామని తెలిపారు.ఈ వ్యవస్థ ద్వారా మెటీరియల్ వినియోగంపై పూర్తి సమాచారం ఆన్లైన్లో నమోదు అవుతుండటంతో పారదర్శకత పెరుగుతుందని, మెటీరియల్ నిల్వల నిర్వహణ కూడా సులభంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విధానం వల్ల విద్యుత్ శాఖలో ఆధునిక సాంకేతికత వినియోగం పెరిగి, సేవల నాణ్యత మరింత మెరుగుపడిందని ఎస్ఈ వెల్లడించారు.

# కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్ ప్రారంభం

**`HPV వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 12 :**

కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కానింగ్ సెంటర్ను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళల ఆరోగ్య రక్షణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన HPV వ్యాక్సిన్ కార్యక్రమాన్ని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలను పెంచడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని తెలిపారు కొత్తగా ప్రారంభించిన స్కానింగ్ సదుపాయం ద్వారా మహిళలు ఇతర రోగులు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా స్థానికంగానే పరీక్షలు చేయించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. అలాగే HPV (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ మహిళల ఆరోగ్య రక్షణలో ఎంతో కీలకమని ఎమ్మెల్యే వివరించారు ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖ క్యాన్సర్ సర్వికల్ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను ముందుగానే నివారించవచ్చని చెప్పారు ముఖ్యంగా యువతులు మహిళలు ఈ వ్యాక్సిన్ గురించి అవగాహన పెంచుకుని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అత్యాధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి12 :** రిటైర్ అయిన ఉద్యోగుల పెన్షన్ ప్రయోజనాలు, దాచుకున్న సొమ్ము వంటి బెనిఫిట్లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలోముఖ్య అతిథి గా పాల్గొన్నారు. సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఉద్యోగ విరమణ పొందిన 26 మంది ఉద్యోగులకు సభ్యత్వం అందజేసి2026 డై?రీలను, మెమోంటోలు హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేసి సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడు తూ గడిచిన రెండేళ్లుగా రాష్ట్రములో 14,వేల మంది ఉద్యోగులు ఉద్యోగ విరమణ చెందినా వాళ్లకు రావాల్సిన గ్రాట్యూటీ, కమ్యూటెడ్ పెన్షన్, జి.పి.ఎఫ్, లీవ్ ఎన్ క్యాష్ మెంట్ అన్నీ కలిసి ఒక్కొక్కరికి సరాసరి రూ.50లక్షల వరకు ఉంటుందని,ప్రస్తుతం వీరందరికీ నెల వారీ పెన్షన్ మాత్రమే వస్తున్నదని, ప్రభుత్వం స్పందించి ప్రతి నెలా ఉద్యోగ విరమణ చేస్తున్న వారికి ఎప్పటికప్పుడు బెనిఫిట్స్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. హన్మంత్ రెడ్డి సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాతం , నాయకులు పూసాల అశోక్ రావ్, ఎం. డి. యాకూబ్ వెలముల ప్రకాష్ రావు,సంజీవ రావు, సత్యనారాయణ,కట్ట గంగాదర్, పబ్బా శివానందం,కుందేళ్ల మురళి,ఉప్పుగళ్ల మురళి, ఏనుగంటి రాములు, ప్రసాద్, రజాక్, సయ్యద్ యూసుఫ్,ఎం. డి. ఇక్బల్, కరుణ, విజయలక్ష్మి, వీరారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన వీరశైవ కార్యవర్గం



**చురకలు విలేకరి, జగిత్యాల ,మార్చి 12 :** జగిత్యాల పట్టణ వీరశైవ బాధ్యులు,కార్యవర్గ సభ్యులు గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వీరశైవ కార్య వర్గ సభ్యుల ప్రమాణస్వీకారానికి హాజరుకావాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ను ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే సంజయ్కుమార్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రమాద బీమా చెక్కు పంపిణీ



**చురకలు విలేకరి,ధర్మపురి,మార్చి 12 :** ధర్మపురి పట్టణంలోని గాయత్రి బ్యాంక్ ఖాతాదారుడైన గోళ్లేన తిరుపతి తిప్పన్న పేట్ లో ప్రమాదంలో మృతి చెందగా గాయత్రి బ్యాంకు నిర్భయ సేవింగ్ ఖాతా ద్వారా మంజూరైన లక్ష రూపాయల ప్రమాద బీమా చెక్కును ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్ మృతుని భార్య గొల్లెన మంగకు గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గాయత్రి బ్యాంక్ మేనేజర్ ఓజ్జల మోహన్, లవకుమార్, సిబ్బంది తదితరులున్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల అందజేత



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 12 :** జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్లో గురువారం శ్రీసత్యసాయి సేవా సమితి జగిత్యాల ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు గోల్ సెట్టింగ్ ఐడియాస్,సక్సెస్ మంత్ర,సెల్ఫ్ కాన్ఫిడెన్స్, ఎక్జామ్ ప్రిపేరేషన్, మోరల్ వాల్యూస్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బట్టు రాజేందర్,చిటుమల్ల లక్ష్మీనారాయణ,వంగల లక్ష్మినారాయణ,ట్రైనర్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు చంద్రకళ,ఉపాధ్యాయులు ఆనంద్ రావు,సంజీవ్,శ్రీనివాస్, విద్య, అరుణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 12 :** చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ క్యాంపులో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా నిర్భయంగా రాయాలని, అదేవిధంగా పరీక్షల తర్వాత మరుసటి రోజు పాఠశాలకు వచ్చి తదుపరి సబ్జెక్టు ప్రిపేర్ కావాలన్నారు. ఏమైనా సందేహాలుంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు జిల్లా విద్యాధికారి హాల్ టికెట్స్, పరీక్షా ప్యాడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు, ఉపాధ్యాయులు బాసిత్, శ్రీదేవి, శ్రీలత, గంగయ్య, షబానా, పవన్, ప్రభాకర్, షెకీల్, అనుజ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యా కమిషన్ సిఫార్సులను విరమించుకోవాలి

**-తపస్ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ప్రసాదరావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 12 :** అసంబద్ధమైన,అశాస్త్రియ మైన తెలంగాణ విద్యాకమిషన్ సిపారసులను విరామించుకోవాలని జగిత్యాల జిల్లా తపస్ అధ్యక్షులు బోయినపల్లి ప్రసాద్‌రావు కోరారు.తపస్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ విద్యా కమిషన్ సిఫార్సులపై గీత గ్రంధాలయం కేంద్రంగాగురువారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో ప్రసాద్‌రావు మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి కమిషన్ ఇచ్చిన నివేదికపై ఉపాధ్యా యులతో చర్చించి అసంబద్ధమైన అశాస్త్రీయమైన నివేదికను తుంగలో తొక్కి ఉపాధ్యాయుల విద్యావంతుల సూచన మేరకు జాతీయ విద్యా విధానం అమలు చేయాలన్నారు.విద్యార్థుల్లో విద్యతో పాటుగా మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే విధంగా ఉండే జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమిషన్ నివేదిక పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా ఉందని తెలంగాణ సమాజానికి ,తెలంగాణ విద్యా కమిషన్ నివేదికకు శాస్త్రీయమైన సంబంధం లేదన్నారు. రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య మాట్లాడుతూ ప్రాథమిక విద్య మాతృ భాషలో జరిగే విధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు సందెల్లి మల్హాల్ రావ్, ఎలిగేటి రాజేంద్రప్రసాద్,గడ్డం మైపాల్ రెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి నాగమల్ల రమేష్,జయసింహారావు,రాజేశ్వర్, రఘునందన్,శ్రీధర్,రజనీకాంత్, జొన్నల పూర్ణచందర్,మేడిశెట్టి రమేష్, తీగల శ్రీనివాస్, సిహెచ్ రమేష్, ప్రవీణ్ రావు, తిరుమల్ రెడ్డి,గంప శ్రీనివాస్,మూర్తి, ఆర్ శ్రీనివాస్,బోయిన్ చంద్రశేఖర్, నర్సింగరావు,కట్ట రామకృష్ణ,బట్టు కిరణ్,భోగ మల్లేశం,రఘుపతి రెడ్డి, తిరుమల్ రెడ్డి,జీవన్ రెడ్డి,జె శ్రీనివాస్, భరత్ రావు,కొలుమ శ్రీనివాస్, దేవరకొండ శ్రీనివాస్,చుక్క మల్లికార్జున్, దువ్వ రవీందర్,అశోక్,సింగం మహేష్, ప్రకాష్, నందు నాయక్ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

# శారీరక దారుఢ్యం పెంపొందుతాయి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 12 :**

క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందు తాయని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ వివేకానంద మినీ స్టేడియంలో తెలంగాణ యూత్ స్పోర్ట్స్ అథారిటీ వారిఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అస్మిత ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి అస్మిత లీగ్ పోటీలను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,అదనపు కలెక్టర్ బిఎస్.లత ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం క్రీడా స్ఫూర్తి పెంపొందిస్తాయని,జిల్లా కేంద్రం లో క్రీడల అభివృద్ధికి అనునిత్యం అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జగిత్యాల వివేకానంద ఇండోర్ స్టేడి యంలో బాక్సింగ్,షటిల్ తదితర క్రీడలకు క్రీడాకారుల కోసం అన్ని వసతులను కల్పించామన్నారు.క్రీడల అభివృద్ధికి గత ప్రభుత్వంలో చేపట్టిన పనులకు పాత బకాయిలు 30లక్షల వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో చెల్లిం చామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నా రని,ఇటీవల బాక్సింగ్ క్రీడలో ఉత్తమ పథకాలు సాధించిన విద్యార్థిని నీట్ పరీక్షలో సీటు సాధించడం ఆనంద దాయకమన్నారు.జగిత్యాల మున్సిపల్ లేదా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధుల తో క్రీడ మైదానాల మరింత అభివృద్ధికి కృషి చేస్తానని,జగిత్యాల నియోజక వర్గంలో క్రీడల అభివృద్ధికి అన్ని విధాలుగాఅండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ రవి కుమార్,కౌన్సిలర్ అరవ లక్ష్మీ,సిరిసిల్ల శ్రీనివాస్,విద్యార్థులు, పిఈటి లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దళితవాదమే కాంగ్రెస్ పునాది

**-టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 12 :** దళితవాదం పునాదితోనే కాంగ్రెస్ పార్టీ నిర్మితమై ఉన్నదని అందుకే దళితుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తున్నదని తెలం గాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ,శాసనమండలి సభ్యుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.గాంధీభవన్లో జరిగిన టిపిసిసి ఎస్సి సెల్ చైర్మన్‌గా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆది నుండి కాంగ్రెస్ పార్టీ దళితుల సంక్షేమానికి పాటుపడుతూ వస్తున్నదని, ఆ క్రమంలోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తూ దళితుల పక్షపాతిగా పేరు తెచ్చుకున్నదని చెప్పారు. దళితులు కూడా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండడం వల్లనే ఇన్నాళ్లు కేంద్రాన్ని, రాష్ట్రాన్ని పాలించగలిగిందని ఆయన చెప్పారు. దళితులను విస్మరించే ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాధించదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం రేవంత రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలతోపాటు దళితులు సంతోషంగా ఉన్నారని, ఈ కారణంగానే వచ్చే ఎన్నికల్లో 100కు పైగా స్థానాలను గెలుచుకోవడం ద్వారా రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్‌పార్టీ అధికారం లోకి రావడం ఖాయ మని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ విభాగం అత్యంత కీలక,ఈ విభాగాన్ని శక్తి వంతంగా తీర్చిదిద్దే బాధ్యతను డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణకు అప్పగించామని ఆయన చెప్పారు. రానున్న రోజుల్లో దళితులకు అధిక ప్రాధాన్యాలు కల్పిస్తామని ఆయన చెప్పారు.ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దళితులు ప్రధాన భూమిక పోషించారన్నారు. ఆ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా దళితుల అభినందికి పెద్దపీట వేస్తున్నారు.గతంలో ఎన్నడూ లేదు విధంగా నలుగురు ఎస్సీలకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు.దేశ ప్రజల ఆత్మ గౌరవాన్నీ ప్రధాని నరేంద్ర మోదీ అగ్ర రాజ్యం అమెరికాకు తాకట్టు పెట్టారని అద్దంకి విమర్శించారు.ట్రంప్ చెబుతేనే గ్యాస్,పెట్రోల్,డీజిల్ కొనే దుస్థితికి మోడీ చేరుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా పదవి స్వీకారం చేసిన డాక్టర్ కదంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దళితుల మధ్య సుహృద్భావాన్ని భావాన్ని పెంచి వారి ఏకం చేసే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతోనే తాను ఎమ్మెల్యేగా, డీసీసీ అధ్యక్షుని కాగలిగానని, ఇప్పుడు కూడా ఎస్సీ సెల్ చైర్మన్ అయ్యానని వారి ఆశలు ఆశయా లను నెరవేర్చడమే కర్తవ్యంగా పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. దామాషా ప్రకారం ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిం దేనని ఆయన స్పష్టం చేశారు టిఆర్ఎస్ పాలనలో దళితులకు ఇచ్చిన అసైన్మెంట్ భూములను లాక్కున్నారని తిరిగి దళితులకు ఆ భూములను ఇప్పించాలని ఆయన కోరారు.అంతేకాకుండా అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# గీత కార్మికుల కుటుంబాలకు రూ.5లక్షలు ఇవ్వాలి

**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 12 :** ప్రమాదవశాత్తు మృతి చెందిన గీత కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఇవ్వాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు.గొల్లపల్లి మండలం శ్రీరాములు పల్లె గ్రామంలో రెవెల్ల హన్మండ్లు గౌడ్ చెట్టు పై నుండి పడి మృతి చెందగా,వారి కుటుంబ సభ్యులను గురువారం జీవన్‌రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ గీత వృత్తి అత్యంత ప్రమాదకరమైన వృత్తి అని అన్నారు.గీత కార్మికులు మరణించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలన్నారు.ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని గీత కార్మికుల హక్కుల కొరకు కృషి చేస్తానని జీవన్ రెడ్డి తెలిపారు.

## కవ్వంపల్లిని కలిసిన మాజీ చైర్పర్సన్



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 12 :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన కవ్వంపల్లి సత్య నారాయణను గురువారం హైద్రాబా ద్లోని గాంధీభవన్లో జగిత్యాల మున్సి పల్ మాజీ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## పుష్కర ఘాట్‌లను పరిశీలించిన విధ్యుత్ అధికారులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని కోమటి కోండాపుర్,ఎర్దండి,ములరాంపుర్, బర్దిపుర్, వేములకుర్తి, ఫకీర్ కోండాపుర్ గ్రామలలోని పుష్కర ఘాట్ లను మెట్ పల్లి విధ్యుత్ శాఖ డివిజన్ అదికారి మదుసుధన్ గురువారం పరిశీలించారు. 2027 సవత్సరం లో తెలంగాణ రాష్ట్రం లో గోదవరి నది పుష్కరాలు వస్తున్న సందర్భంగా ఘట్ ల వద్ద విధ్యుత్ మరమ్మతులు తదితర సమస్యలు గుర్తించి నివేదిక సిద్ధం చేసీ ఉన్నతాధికారులకు పంపారు.ఈకార్యక్రమంలో ఎడిఈ జక్కుల అమరేంధర్,ఇంచార్జి ఎఇ దారవత్ రాజేష్ నాయక్ ,లైన్ మెన్ కోలిపాక రాజు,గట్ల శ్రీధర్,ఎఎల్ ఎం చింతకింది రవి, నాయకులు సంఘం సాగర్, కానుగంటీ శేఖర్, విడిసీ అధ్యక్షుడు గుమ్మల గంగన్న, తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 14న ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో దావతే ఇఫ్తార్

**-ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేగ్ కరీంనగర్ రాక**

**-ఆమీర్‌నగర్ మధు గార్డెన్లో ఏర్పాట్లను పరిశీలించిన ఎంఐఎం నేతలు**



**కరీంనగర్,మార్చి 12 :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శనివారం నగరంలోని కమాన్ టూ హౌసింగ్ బోర్డ్ రోడ్‌లో గల మధు గార్డెన్‌లో ఎంఐఎం పార్టీ ద్వారా దావతే ఇఫ్తార్‌తో పాటు భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు.ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన దావతే ఇఫ్తార్ కార్యక్రమ సన్నాహక ఏర్పాట్లను,ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ దారుసలాం లో సమీక్ష నిర్వహించారు. మధు గార్డెన్ చేరుకొని ఏర్పాట్లపై పరిశీలించారు.ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ దావతే ఇఫ్తార్ కార్యక్రమ ఏర్పాట్లను తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు చేస్తున్నామని వెల్లడించారు.ఈకార్యక్రమానికి ఎమ్మెల్సీ రహ్మత్‌బేగ్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ దావతే ఇఫ్తార్ లో ఉపవాస దీక్షలు పాటించే ప్రతి ఒక్కరికి ఆహ్వానం ఉందని,ఉమ్మడి జిల్లాకు చెందిన,కరీంనగర్ నగరానికి సంబంధించిన ఎంఐఎం పార్టీ కార్యకర్తలు,నాయకులు అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో వస్తుండటంతో,సుమారు 4వేల మందికి సరిపడా భోజన ఏర్పాట్లు, ఇఫ్తార్ విందు ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. సాయంత్రం 4:30గంటల మధు గార్డెన్ చేరుకొని మౌలాన బయాన్ ఉంటుందన్నారు.అనంతరం ఉపవాస దీక్షను విరమించి ఇఫ్తార్ చేసుకొని, ఇదే ఫంక్షన్ హాల్లో మగ్రిబ్ నమాజ్ చేసుకునేలా ఏర్పాటు చేశామని, అనంతరం భోజన ఏర్పాట్లను చేశామన్నారు.కావున కరీంనగర్ పట్టణ ముస్లిం సమాజం భారీ సంఖ్యలో తరలివచ్చి ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దావతే ఇఫ్తార్ కార్యక్రమానికి హాజరై పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని గులాం అహ్మద్ పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్‌నేత దివంగత సమద్ నవాబ్ స్మారకర్థం ఇఫ్తార్ విందు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 12 :** ఇటీవలే మరణించిన కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు దివంగత సమద్ నవాబ్ స్మారకార్థం ఆయన పెద్ద కుమారుడు కాంగ్రెస్ నేత,హుస్సేనీపుర 32వ డివిజన్ నుండి పోటీ చేసిన అహాద్ నవీద్, కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్లా గ్రామంలో టేమ్రిస్ బాలుర 2లో పేద విద్యార్థుల కోసం అద్భుతమైన ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్వర్ బియాబానీ సాహెబ్,హఫీజ్ ఇష్తియాక్ సాహెబ్,సాలార్ వాజిద్, యూనస్,అలీమ్‌నవాజ్ పాఠశాల సిబ్బంది హాజరయ్యారు.విద్యార్థులతో కలిసి ఇఫ్తార్ చేయడం నిజంగా సంతోషకరమైన మరియు శాంతియుత క్షణం.ఈ సందర్భంగా అహద్ నవీద్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల విద్య మరియు వారి భవిష్యత్తు అభివృద్ధికి అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని అన్నారు.మంత్రి శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,అజహర్ ఉద్దీన్,టేమ్రిస్ చైర్మన్ ఫహీమ్ ఖురేషి మార్గదర్శకత్వంలో,మైనార్టీ గురుకులాలు ,సంక్షేమ పథకాలు అన్ని అభివృద్ధి పనులు నేరుగా పర్యవేక్షించ బడుతున్నాయని చెప్పారు.విద్యార్థులతో ఇఫ్తార్ చేయడం ఒక చిరస్మరణీయమైన మరియు సంతోషకరమైన క్షణం. మమ్మల్ని ఎల్లప్పుడూ ఇలాంటి సత్కార్యాలలో భాగస్వామ్యం కావించమని అల్లాహ్ ను కోరుకున్నట్లు అహద్ నవిద్ చెప్పారు.

# పిల్లల భద్రతపై అప్రమత్తత అవసరం

**-డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తుకు ముప్పు**

**-పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 12 :** అంతర్గాం మండలంలో పిల్లల భద్రత,డ్రగ్స్,సైబర్ నేరాలు,రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని అంతర్గాం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో,అంతర్గాం మండల కేంద్రంలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"కార్యక్రమం భాగంగా గోదావరిఖని ఏసీపీ మడత.రమేష్ పర్యవేక్షణలో,రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్,అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి ఆధ్వర్యంలో మండల ప్రజలను ఒకేచోట సమీకరించి పిల్లల భద్రత,డ్రగ్స్ నియంత్రణ,సైబర్ నేరాలు మరియు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, ఎస్.పి.నాయక్ బంజారా (ప్రవచనకర్త) హాజరయ్యారు.ఈ సందర్భంగా డీసీపీ బి.రామ్‌రెడ్డి గారు మాట్లాడుతూ,డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నదని తెలిపారు.యువత చెడు స్నేహాలు మరియు ప్రలోభాలకు లోనుకాకుండా తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఒక్కసారి డ్రగ్స్ కు బానిస అయితే ఆరోగ్యం, చదువు, కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటా యని చెప్పారు.డ్రగ్స్ సమస్య కేవలం వ్యక్తిగత సమస్య మాత్రమే కాకుండా సమాజానికి కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు.ఎవరైనా డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం చేస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని డీసీపీ తెలిపారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనుమానాస్పద ఫోన్ కాల్స్,మెసేజ్‌లు,లింకులు,ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని హెచ్చరించారు.'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని డీసీపీ తెలిపారు.వాహనం నడిపే టప్పుడు హెల్మెట్ ధరించడం,మితిమీరిన వేగంతో వాహనం నడపకపోవడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకపోవడం వంటి నియ మాలు పాటిస్తే ప్రమాదాలను గణనీ యంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్,అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి ,ఎంవీఐ రామగుండం సంతోష్ రెడ్డి,అంతర్గాం మండల సర్పంచులు, దాదాపు 300 మంది స్థానిక ప్రజలు, యువత,విద్యార్థులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రబార్ కౌన్సిల్ సభ్యుడిగా పొన్నం అశోక్‌గౌడ్ గెలుపుపై సంబరాలు



**చురకలు విలేఖరి,కరీంనగర్, మార్చి,12 :** రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడిగా పొన్నం అశోక్‌గౌడ్ విజయం సాధించిన సందర్భంగా కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో జిల్లా కోర్టు న్యాయవాదుల సమావేశ మందిరంలో గురువారం మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ పొన్నం అశోక్ గౌడ్ గెలుపు కోసం కృషి చేసిన న్యాయ వాదులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా అశోక్‌గౌడ్ భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని ఆశిస్తున్నామని అన్నారు.అనంతరం మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ బాధ్యులు భుక్య రజనీస్, కొత్త ప్రకాశ్, కొత్తకొండ శంకర్,సృజన్,గౌతం రాజ్,సీనియర్ న్యాయవాదులు పి ప్రభాకర్ రావు, కూర శ్రీనివాస్ రెడ్డి,బొమ్మ పవన్,పి సజన్,బి నర్సింహ రెడ్డి, టి పవన్, దేవ కిషన్, కే భూమయ్య,వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో సత్తా చాటిన వరంగల్ విద్యార్థి

**-ఎన్.సి.సి కార్యాలయంలో దాసరిరాకేష్‌కు ఘన సన్మానం**



**చురకలు ప్రతినిధి,వరంగల్,మార్చి 12 :** దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని వరంగల్ జిల్లా కీర్తిని జాతీయస్థాయిలో చాటిన వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి జి.రాకేష్‌ను వరంగల్‌లోని ఎన్.సి.సి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.గర్వకారణం: కల్నల్ పి.పి.కిషోర్ ఈ సందర్భంగా 1వ తెలంగాణ సి.టి.ఆర్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ పి.పి. కిషోర్ మాట్లాడుతూ, దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వంటి ప్రముఖుల సమక్షంలో జరిగిన ప్రతిష్టాత్మక వేడుకల్లో పాల్గొనడం సాధారణ విషయం కాదని,ఇది జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. కఠోర శ్రమ, క్రమశిక్షణతోనే ఇలాంటి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు.దాసరి రాకేష్‌ను శాలువాతో సత్కరించి,అభినందన పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కల్నల్ కిషోర్‌తో పాటు సీనియర్ జె.సి.ఓ మహమ్మద్ ఆరీఫ్,సి.టి.ఓ పవన్ కళ్యాణ్,ఎన్.సి.సి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.దాసరి రాకేష్ సాధించిన ఈ విజయంతోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని,భవిష్యత్తులో అతను మరిన్ని శిఖరాలను అధిరోహించాలని అతిథులు ఆకాంక్షించారు.

# గురువు తదితరులకు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 12 :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు మొహమ్మద్ ఖాన్ తనయుడు ముస్లిం మైనార్టీ నాయకుడు మెహరాజ్ ఖాన్ ,మస్జిద్లలో రంజాన్ సందర్భంగా మత గురువు ఫెరోజ్ ఆలయంలో ఘనంగా సన్మానించారు.రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మహారాజ్ మత గురువైన పేరజాలంను శాల తో సత్కరించారు.అనంతరం మెహరాజ్ గుండారం గ్రామానికి చెందిన షేర్ ఖాన్, జలీలను మెహరాజ్ సన్మానించారు. గుండారం మస్జిద్ కు నెలపాటు ఇఫ్తార్ కొరకు పండ్లు ఫలాలు అందజేసిన మహిరాజ్ ఖాన్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మతీన్ ఖాన్,షేర్ ఖాన్, జలీల్, సయ్యద కలీం,చోటు, ఇజాద్ ఖాన్ ,జాకీర్ గౌస్, షకీల్, ఎండి సద్దాం, షోయబ్, ముజాహిద్, అబ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులు సరే....ప్రధాని మోదీ ఫోటో ఏది..?

**-బిజెపి పార్లమెంట్ కన్వీనర్ , 50వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 12 :** ప్రజా పాలన. ప్రగతి ప్రణాళిక 90 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లకు కరీంనగర్లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ తరగతుల్లో బిజెపి పార్లమెంట్ కన్వీనర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అధికారుల తీరుపై తీవ్ర అసహనం,అసంతృప్తి వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లకు శిక్షణ తరగతుల సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోను పెట్టి ప్రధాన మంత్రి నరేంద్ర మోది ఫోటో పెట్టకపోవడంపై అధికారుల తీరును ప్రవీణ్‌రావు తప్పు పట్టి మాట్లాడారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అధికశాతంలో నిధులు అందిస్తుందని,స్మార్ట్ సిటీ కోసం వందలకోట్లు నిధులు అందించింది కూడా కేంద్రంలోని మోదీ ప్రభుత్వమేనన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలు, అభివృద్ధి కోసం నిధులు నగర పాలక సంస్థకు అవసరమైనప్పుడు కేవలం ముఖ్యమంత్రి ఫోటో పెట్టి, ప్రధానమంత్రి ఫోటో పెట్టకపోవడం సరికాదన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ లో నేడు బిజెపి అధికారంలో ఉందని , దేశ ప్రధాని మోదీ ఫోటో కచ్చితంగా ఉండేవిధంగా అధికారులు ఇకనైనా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రధానమంత్రి హోదాకు తగిన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని , కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో జరుగుతున్న కార్యక్రమాల్లో కచ్చితంగా ప్రధాని మోదీ ఫోటో పెట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# పోలీస్ స్టేషన్‌కు న్యాయం కొరకు ప్రజలు నిర్భయంగా రావాలి

**-ఎల్లారెడ్డిపేట నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ.వెంకటేష్**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 12 :** ఎల్లారెడ్డి పేట పోలీస్ సర్కిల్ పరిధిలోని ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి,గంభీరావుపేట మండలాల పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని అన్ని గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణ కు కృషి చేస్తామని ఎల్లారెడ్డిపేట నూతన పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ.వెంకటేష్ పేర్కొన్నారు.నూతన సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన సిఐ వెంకటేష్‌ను గత 38ఏళ్లుగా ఎల్లారెడ్డిపేట మండలం లో వివిధ దినపత్రికల్లో పనిచేసిన సీనియర్ జర్నలిస్టు ప్రస్తుతం అరుణ ప్రభ దినపత్రిక జిల్లా స్టాఫర్‌గా పని చేస్తూ ఎల్లారెడ్డిపేట బాధ్యతలు కూడా చూస్తున్న శ్రీనివాస్ రాజు,దిశ జర్నలిస్టు పెంటము శ్రీనివాస్,హెచ్ 5 చానల్ జర్నలిస్టు యమగొండ పద్మారెడ్డి,నేటి ప్రభాత దర్శిని జిల్లా జర్నలిస్ట్ పంజా సంపత్ కుమార్ లు కలిశారు.సి ఐ నీ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలకు మెరుగయిన న్యాయ సహాయం అందించాలని జర్నలిస్టులు కోరారు.జర్నలిస్టుల సూచన మేరకు తన సర్కిల్ పరిధిలోని ప్రజలు న్యాయ సహాయం కొరకు నిర్భయంగా పోలీస్ స్టేషన్లకు రావాలని, చట్టపరంగా వారికి న్యాయం జరిగేలా చూస్తామని సిఐ తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసు లు విధులు నిర్వహిస్తారని సిఐ తెలిపారు.పోలీస్ స్టేషన్‌ల పరిధిలో అసాంఘిక కార్యకలాకాలకు పాల్పడుతూ,చట్ట వ్యతిరేక కలాపాలకు పాల్పడే వారిపై నిఘా పెడతామని సిఐ తెలిపారు.గ్రామాలలో కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దోపిడీలు, దొంగ తనాలు జరుగ కుండా గ్రామ పోలీస్ వ్యవస్థను పటిష్ట పరిచనున్నట్లు సి ఐ పేర్కొన్నారు.గ్రామాలలో ప్రజా ప్రతినిధులు సిసి కెమెరాలు పని చేసేలా చూడాలని,అనుమానిత వ్యక్తుల కదలికలపై స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సిఐ సూచించారు.శాంతి భద్రతలు కాపాడుటలో పోలీసులకు ప్రజలు సహకరించాలని సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలను,ప్రజా ప్రతినిధులను, అన్ని వర్గాల వారిని సి ఐ వెంకటేష్ కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం పంతులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 12 :**


వివాహ మహోత్సవంలో పాల్గొని గురువారం నూతన వధూ వరులను మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం పంతులు ఆశీర్వ దించారు. రామలక్ష్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడ ప్రమీల సిద్దిరెడ్డి కుమారుడు ప్రవీణ్ రెడ్డి రాజేశ్వరి గురువారం వివాహ మహోత్సవం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్‌పార్టీ నాయకులు కటకం మృత్యుంజయంతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఓరుగంటి తిరుపతి,ముస్తాబాద్ ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ అధ్యక్షులు రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్ల బాల్రెడ్డి సద్ది లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ షేక్ గౌస్ బాయ్ నాయకులు బండారి బాల్రెడ్డి,జర్నలిస్టులు కాసు శ్రీనివాస రాజు పెంటం శ్రీనివాస్ యమగొండ పద్మారెడ్డి జహంగీర్ బాయ్ మద్దుల పద్మారెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# రోడ్లపై చెత్తాచెదారం వేస్తే భారీ జరిమానా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (రామగిరి) మార్చి 12 :** రోడ్లపై చెత్తాచెదారం వేస్తే కఠిన చర్యలు తప్పవని రామగిరి మండలం పన్నూరు గ్రామ సర్పంచ్ చిందం మహేష్ పటేల్ హెచ్చరించారు. గురువారంప్రజా పాలనా - ప్రగతి ప్రణాళికఅపరిశుభ్ర కార్యక్రమంలో భాగంగా పన్నూరు గ్రామ పంచా యతీ కార్యాలయం లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సర్పంచ్ చిందం మహేశ్ అధ్యక్షతన జరిగిన సభలో గ్రామ పంచాయతీ పరిధిలో పెద్ద మొత్తంలో వ్యర్థాలను ఉత్పత్తి చేసే వారు,దుకాణదారులు, మాంసం మరియు చేపలు అమ్మేవారు, ఫంక్షన్ హాల్ యజమానులు వ్యర్థాలను రోడ్లపై వేయడం వల్ల అపరిశుభ్ర వాతావరణం ఏర్పడు తుందని, దీని వల్ల ప్రజలు రోగాల బారిన పడాల్సి వస్తుందని, ప్రతీ షాప్ యజమానులు, హోటళ్ల లో వ్యర్థాలను చెత్త బుట్టల్లో సేకరించి, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ కు ఇవ్వాల్సిందిగా సూచించారు. నిభందనలు పాటించని, యజమాను లకు గ్రామ పంచాయతీ ద్వారా ఫైన్ వసూలు చేయడం జరుగుతుందని, వారు తెలిపారు.అదే విధంగా పన్నూరు గ్రామ పంచాయతీ పిఎం ఎస్‌వి నిధి కింద ఎంపిక జరిగిందని,చిరు వ్యాపా రులకు ఈ పథకం కింద బ్యాంకు ద్వారా లోన్ మంజూరి చేయడం జరుగుతుందని,వారు తెలిపారు.

# సోషల్ మీడియాపై పోలీసుల నిఘా



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 12 :** సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్,వాట్సాప్,ట్విట్టర్, ఇన్స్టా గ్రామ్ మొదలైన వాటిలో వ్యక్తిగతంగా,మత విద్వేషాల కు,రాజకీయాలకు,మరే ఇతర సంబంధించిన ఫెక్ మెసేజ్‌లు ,వీడియోలు, ప్రజలెవరూ పోస్టులు చేయడం,ఫార్వార్డ్ చేయడం చేయవద్దని, దూషించు కోరాదని, ఒకవేళ ఎవరైనా ఇట్టి ఆదేశాలను ఉల్లంఘించి ఫార్వార్డ్ చేసిన పోస్ట్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ లపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయిని ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి గారు తెలిపారు.ప్రతి ఒక్కరు ఎలాంటి ఉద్వేగాలకులోనూ కాకుండా సంయమనం పాటిస్తూ శాంతి భద్రతల సంరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు.

# ప్రతిపాదించిన వారికి ధన్యవాదాలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి జిల్లా) మార్చి 12 :** తెలంగాణ రాష్ట్ర మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యుడిగా నన్ను ప్రతిపాదించి, నా నియామకానికి కారకులైన వారికి పేరుపేరునా ధన్య వాదాలు అని టి యు డబ్ల్యు జే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ పేర్కొన్నారు. ఇండియన్ జర్నలిస్ట్స్‌యూనియన్ (ఐజేయు) జాతీయ నాయకత్వానికి, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయుడబ్ల్యు జే) రాష్ట్ర కార్యవర్గానికి, ప్రత్యేకంగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని పేర్కొన్నారు.గతం మాదిరిగానే అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందేలా యూనియన్ గొంతుకగా కృషి చేస్తానని భరోసా ఇస్తున్నాను అని స్పష్టం చేశారు.

# గ్రామాభివృద్ధిలో భాగస్వాములు అవుతాం

**-సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 12 :** గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని టి టి ఎస్ అంతర్గాం సర్పంచ్ అంగోతు కుమార్ నాయక్ అన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ లో గ్రామ కాలని ప్రజల కు వర్షాకాలం ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రధాన రహదారి నుండి గ్రామ రోడ్డు వరకు సిసి రోడ్డు పనులను సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ మాట్లాడుతు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తున్నానని తెలియజేయడం జరిగింది. రాబోయే కాలంలో కూడా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి తీర్చిదిద్దుతానని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ఇందిరమ్మ కాలనీలో సిసి రోడ్డు ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్ తెలిపారు. అనంతరం సర్పంచ్ చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను చూసి ప్రజలు సర్పంచికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంగోతు రవి కుమార్ నాయక్ పంచాయతీ కార్యదర్శి అంకం రవికుమార్ పాలకవర్గం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పోస్ట్ కార్డుల ఉద్యమం

**-కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు : బైరి విజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 12:** ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ తెలిపారు గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి సౌజన్యంతో ఈ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రారంభించిన ప్లాస్టిక్ రహిత సమాజం కోసం చేపట్టిన ఈ ఉద్యమం అభినందనీయమని అన్నారు ఇది సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు భావితరాలకు ఆరోగ్యకరమైన శుభ్రమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అత్యవసరమని పేర్కొన్నారు ప్రజారోగ్యం పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ చిలివేరి రాజశేఖర్ లేడీ రిప్రెసెంటేటివ్ అంబల్ల నాగ నిర్మలతో పాటు బార్ అసోసియేషన్ సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

# గ్రామాల స్వయం సమృద్ధికి కృషి చేయాలి

**-అభివృద్ధిలో సర్పంచుల పాత్రే కీలకం**
**-బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం పాటుపడుదాం**
**-గ్రామానికి సర్పంచ్ సుప్రీం ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికపై అవగాహన పెంచుకోవాలి**
**-99 రోజుల కార్యాచరణలో భాగస్వాములవ్వాలి**
**-కలెక్టర్ చిత్రా మిశ్రా**





**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 12 :** గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని.. విధులు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి గ్రామాల స్వయం సమృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు.గురువారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని సర్పంచులకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.వివిధ శాఖల అధికారులు హాజరై.. 99 రోజుల కార్యాచరణలో చేపట్టాల్సిన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై ప్రసంగించారు.. 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయ- వ్యయాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ తదితర అంశాలపై సర్పంచులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు.ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరిచేలా నాణ్యమైన విద్య వైద్యం అందించడంతో పాటు పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.పన్నుల వసూలుతో పాటు సొంతంగా ఆదాయం పెంచుకోవాలని సర్పంచులకు సూచించారు.ఆదాయం పెంపుపై దృష్టి పెట్టి గ్రామాల అభివృద్ధికి నిరంతరం పాటుపడాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సమావేశాలు గ్రామసభలు నిర్వహిస్తూ..నిత్యం వార్డులను పర్యవేక్షిస్తూ సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించాలని సూచించారు. బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సర్పంచులు వార్డు సభ్యుల సహకారంతోనే పేదలకు సక్రమంగా అందుతాయని పేర్కొన్నారు. గ్రామానికి సర్పంచి సుప్రీమ్ అని ఉద్ఘాటించారు అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలను ప్రగతి పథంలో తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. పుట్టిన ప్రాంతానికి సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టమని ఆ విధంగా భావిస్తూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు.గ్రామాలను అభివృద్ధి చేసి పది తరాలకు గుర్తుండిపోయేలా సర్పంచులు పనిచేయాలన్నారు. గ్రామ సర్పంచులు అన్నీ తామై వ్యవహరిస్తూ ప్రజలకు భరోసా నింపాలన్నారు.

**ప్రజలకు మరింత చేరువ కావాలి**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ..ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో సగానికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. తెల్ల రేషన్ కార్డుల జారీ చేపట్టామన్నారు .సర్పంచులు బాగా పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 99 రోజుల కార్యాచరణలో అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాలన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక బృహత్తర కార్యక్రమమని దీన్ని సర్పంచులు అంత చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. గాంధీ స్ఫూర్తితో ముందుకు సాగాలి. భారతావానికి పల్లెలే పట్టుకొమ్మలు అన్న గాంధీజీ మాటలను స్ఫూర్తిగా తీసుకొని 99 రోజుల కార్యాచరణలో భాగస్వాములు కావాలన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని.. గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఇది సదా అవకాశమని..నూతన సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.గ్రామాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందినవారు , ఉన్నత స్థానాల్లో నిలిచిన వారి సహకారం తీసుకొని గ్రామపంచాయతీలను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. అందరి సహకారంతో గ్రామాలను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలన్నారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూస్తూ.. అన్ని శాఖల అధికారుల సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. వివిధ అంశాలపై సర్పంచులకు పురుష సాయిలు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, డిపిఓ జగదీశ్వర్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిఆర్డిఓ శ్రీధర్, డీఏవో భాగ్యలక్ష్మి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,మార్చి 12 :** ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సిరాజోద్దీన్ మన్సూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ హజరై పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని, మైనార్టీల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజెంగి నందయ్య, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం,కౌన్సిలర్ కమలోద్దీన్,నాయకులు సమీండ్ల శ్రీనివాస్,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,మున్ను తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదవాలి ఉత్తమ ర్యాంకులు సాధించాలి

**-గోదావరిఖని ఏసిపి మడత రమేష్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 12 :** ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉత్తమ ర్యాంకులు సాధించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. గురువారం రామగుండం సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.పదవ తరగతి పరీక్షలు మార్చి 14 నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో రామగుండం సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఆర్యవైశ్య సంఘం సలహాదారు సురేష్ సహకారంతో, రామగుండం గురుకుల పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో, ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గురుకుల పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి సతీష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, రామగుండం ఎస్ఐ సంధ్య హాజరై విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థి దశ జీవితంలో ఎంతో కీలకమైందని, ఇప్పుడే కష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. పదవ తరగతి పరీక్షలను లక్ష్యంగా పెట్టుకుని శ్రద్ధగా చదివి మంచి జీపీఏ సాధించాలని సూచించారు. చదువుకున్న వారికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులకు ఎల్లప్పుడూ తమవంతు సహకారం ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, తల్లిదండ్రులు మరియు గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎస్‌వీపీ రజిత, జేవీపీ రజిత, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఉషారాణి మురళి, ప్రధాన కార్యదర్శి కె. భాగ్యలక్ష్మి, వైస్ చైర్మన్ మాధవి, కోశాధికారి బాదె అంజలి, కార్యదర్శులు సంధ్యారాణి, రజిత, పేరెంట్స్ కమిటీ నాయకులు నవీన, శైలజ, కళ్యాణి, జ్యోతి, పేరెంట్స్ కమిటీ జిల్లా నాయకులు సంపత్, సతీష్, ఉపాధ్యాయులు తేజశ్విని, నర్మద, రజిత, సునీత, సమత, మానస, శ్రీదేవి, శ్రీలత, హెచ్ఎస్ మేడమ్‌తో పాటు కళాశాల సిబ్బంది మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగస్వామ్యులు కావాలి

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-ప్రభుత్వ పాలన, పథకాలు, విధులు తదితర అంశాలపై జిల్లెలలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులకు అవగాహన**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 12 :** ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులు భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలిలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం తంగళ్ళపల్లి మండలం జిల్లెలలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో నిర్వహించగా,కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే,అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ఐదుదశలో కార్యక్రమాలు ఉన్నాయని వెల్లడించారు. ఏప్రిల్ 2వ తేదీన మొదటి దశలో భాగంగా గ్రామ సభలు నిర్వహిస్తారని, రెండో దశలో ఏప్రిల్ 16వ తేదీన మండల స్థాయిలో కార్యక్రమాలు, మూడో దశలో మే 2వ తేదీన నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు, నాలుగు దశలో మే 22వ తేదీన జిల్లా స్థాయిలో విస్తృత కార్యక్రమాలు,ఐదో దశలో జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నారని వివరించారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పై సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 3వ తేదీన ప్రకటించారని,6వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు,విప్,ఎమ్మెల్యేల సమక్షంలో 99 రోజుల కార్యాచరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారని తెలిపారు.జిల్లాలో ఇప్పటిదాకా ఇందిరమ్మ ఇళ్లు 573పూర్తి అయ్యాయని ,మిగితా ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు.3 లక్షల91వేల సిలిండర్లు 500 కే సరఫరా చేసామని,46,492 మంది రైతులకు రూ.370కోట్ల 75 లక్షల రుణ మాఫీ ప్రభుత్వం చేసిందని, లక్ష 26వేల మంది రైతులకు రైతు భరోసా అందించిందని, 22వేల 554 నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, వివిధ గృహ జ్యోతి,ఉచిత బస్సు ప్రయాణం,ఇతర సంక్షేమ పథకాలతో లబ్ది పొందుతున్నారని తెలిపారు.ప్రజా పాలనలో రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలు కీలకమని వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు, ప్రభుత్వ పాలన,అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు.ప్రజలకు కావలసిన వసతులు, ఇతర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. 99 రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.ప్రతి గ్రామం, మున్సిపాలిటీలో నిత్యం పారిశుద్య పనులు,రోడ్లు,మురుగు కాలువలు శుభ్రం చేయించాలని సూచించారు.ఇంటి పన్ను,ఇతర పన్నులు వసూలు చేయించాలని తెలిపారు.చెత్తను సేకరించి,తడి,పొడి చెత్తగా వేరు చేయాలని,సెగ్రిగేషన్ షెడ్లు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని ఆదేశించారు.వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అన్ని కార్యక్రమాలపై తమ గ్రామం, మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో సమాచారం చేరవేయాలని, ఆయా కార్యక్రమాల్లో భాగస్వామ్యులు అయి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాల భవనాల నిర్మాణాల్లో వేగం పెంచాలని,జూన్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రారంభోత్స వానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. తమ పరిధిలోని విద్యాలయాలు, హాస్టల్ లలో పారిశుధ్య పనులు చేయించాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతుందా అని పరిశీలించాలని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషకాహారం లోపం ఉన్న పిల్లలను గుర్తించాలని,వారికి సంక్షేమ శాఖ ద్వారా పోషకాహారం అందేలా చూడాలని సూచించారు.రైతులు ఒకే పంటను సాగు చేయకుండా చూడాలని, ఇతర వాణిజ్య పంటల సాగును ప్రోత్సహించాలని,పంటల వైవిధ్యాన్ని కొనసాగించాలని సూచించారు.ప్రజా ప్రతినిధులు తమ పదవి కాలంలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, అర్హులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని సూచించారు.గ్రామ సభల సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ..గత ఏడాది కాలంలో వివిధ నేరాల్లో 700మంది మరణించారని,రోడ్డు ప్రమాదాల్లో 7వేల మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు.ద్విచక్ర వాహనదారులు ప్రధానంగా హెల్మెట్ లేకుండా వెళుండడంతో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.హెల్మెట్ ధరించాలని, వాహనం ఎక్కినప్పటి నుంచి కింద దిగే వరకూ సెల్ ఫోన్ వినియోగించవద్దని సూచించారు. ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే అవుతున్నాయని తెలిపారు.సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు.కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని,సైకిల్ నడిపే పిల్లలు దానికి వాడే హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ చేయవద్దని సూచించారు. రోడ్డు ప్రమాద క్షతగాత్రులను మొదటి గంటలో ఆసుపత్రికి తీసుకు వెళ్లి వైద్య సహాయం అందించే వారికి ప్రభుత్వం రహవీర్ కింద రూ.25వేల సహాయాన్ని అందిస్తుందని,రోడ్డు ప్రమాద బాధితుల ను ఆసుపత్రిలో రూ.1 లక్ష 50 వేల వైద్యం పొందే సదుపాయం ఉందని వెల్లడించారు.వివిధ శాఖల షెడ్యూల్, కార్యక్రమాల వివరాలను ఆయా శాఖల అధికారులు వివరించారు.పురపాలక, పట్టణాభివృద్ధి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అలాగే అన్ని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మార్చి 6 వ తేదీ నుండి మార్చి 15 వ తేదీ వరకు ఆరోగ్యం,అరైవ్ అలైవ్,సంక్షేమం,శిశు భద్రత,రక్షణ "డ్రగ్స్‌కు నో చెప్పండి" వ్యవసాయం, విద్య,యువజన,మహిళలు పర్యావరణం అటవీ, పర్యావరణ, విజ్ఞాన సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీ నుండి జూన్ 12 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించ బడుతుంది.తమ శాఖల పరిధిలో అమలు అవుతున్న సంక్షేమ పథకాల వివరాలు, అర్హతలు ఇతర వివరాలను వెల్లడించారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కార్యక్రమం లో డీఆర్డీఓ గీత, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా వైద్య అధికారి రజిత, మున్సిపల్ చైర్మన్లు రాజు,కళ,సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్,పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్,జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం,వ్యవసాయ కళాశాల డీన్ సునీత దేవి,వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,గ్రామ సర్పంచ్ దుబ్బాక రజిత తదితరులు పాల్గొన్నారు.

### జగిత్యాలను అన్ని రంగాల్లో

# ముందుకు తీసుకెళ్తాం




**-ప్రజాపాలన..ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి**
**జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 12 :** జగిత్యాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని, ప్రజా పాలన..ప్రగతి ప్రణాళికను విజయ వంతం చేయాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్లు హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల మున్సిపల్ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని,రాష్ట్రంలోని ఏ మున్సిపాలిటీకి లేని విధంగా యూఐడిఎఫ్ స్కీం ద్వారా జగిత్యాల మున్సిపాలిటీకి రూ.62కోట్ల నిధులు మంజూరు అయ్యా యని తెలిపారు.ప్రణాళిక బద్ధంగా భావితరాలను దృష్టిలో ఉంచుకొని సహజ వనరులు, చెరువులు, కుంటను పరిరక్షిస్తూ అభివృద్ధి పనులు చేస్తామన్నారు.అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజాగౌడ్ మాట్లాడుతూ ప్రాధాన్య క్రమంలో నిధులు వెచ్చిస్తూ జగిత్యాల మున్సిపాలిటిని అభివృద్ధి చేయాలని, పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని,జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు.అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పచ్చదనం, పరిశుభ్రమైన జగిత్యాల లక్ష్యంగా 2026-27 ఆర్థిక సంవత్స రానికి సంబంధించిన బడ్జెట్ను రూపొందించామని,ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సహకారంతో తమ పాలకవర్గం జగిత్యాలను అభివృద్ధి పథములో ముందుకు తీసుకెళ్తుందన్నారు.2026-27 సంవత్సరానికి గాను 83.99 కోట్ల బడ్జెట్ను పాలక వర్గం ఏకగ్రీవంగా ఆమోదించిందని, మొత్తం బడ్జెట్లో గ్రీన్ బడ్జెట్‌కు 10శాతం బడ్జెట్‌ను కేటాయించామని చైర్పర్సన్ తెలిపారు.ఈ సమావేశంలో కమిషనర్ హెచ్.ఎం. స్పందన, వైస్ చైర్ పర్సన్ జీనత్ పర్వీన్, అధికారులు,కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# ఎలాంటి భయలు లేకుండా నిర్భయంగా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

**-ఒత్తిడిని అధిగమించి పరీక్షలకు సిద్ధం కావాలి : డీసీపీ బి.రామ్ రెడ్డి ఐపీఎస్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) మార్చి 12 :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల భద్రత డ్రగ్స్ మరియు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు మరియు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ లో భాగంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో ఓదెల మండలంలోని పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ- విద్యార్థులకు అవగాహన సదస్సు, ప్యాడ్స్, జామెంట్రీ బాక్స్, పెన్స్ పంపిణి కార్యక్రమం ను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో ఓదెల మోడల్ స్కూల్లో నిర్వహించడం జరిగింది అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి ఐపీఎస్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. పరీక్ష సామగ్రి పరీక్ష ప్యాడ్స్, కంపాస్ బాక్స్, పెన్స్ ను డిసిపి వి బి రామ్ రెడ్డి ఐపీఎస్,పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ చేతుల మీదుగా అందజేశారు.ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ...పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందోళన ఉంటుందని భయం ఆందోళన విడి ఆత్మవిశ్వాసం ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని డిసిపి గారు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు నిర్భయంగా ఎలాంటి భయాలకు, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో వార్షిక పరీక్షలు రాయాలని సూచించారు.. ఒత్తిడిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు. దాదాపుగా ప్రజలందరూ వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులే ఉంటారువారందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసిస్తారు కాబట్టి వారికి సహకారంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసి రాబోయే వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. పదవ తరగతి అనేది జీవితంలో ఒక మొదటి మెట్టుగా భావించి చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని డీసీపీ సూచించారు.డిసిపి ఏసిపి , ఇతర పోలీసు అధికారులు అందరూ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, పోత్కపల్లి ఎస్సై ధీకొండ రమేష్, సిబ్బంది, వై రమేష్ ఎంఈఓ,, మోటివేషన్ స్పీకర్ నరసింహా రెడ్డి ,పద్మ హెచ్ఎం జెడ్ పి హెచ్ ఎస్ ఓదెల,బి సాంబయ్య జిహెచ్ఎంపిహెచ్ ఎస్ పోత్కపల్లి, ఎన్ ఏసుదాసు జిహెచ్ఎం జడ్.పి.హెచ్.ఎస్ కొలనూరు, వై రమేష్ జిహెచ్ఎం జడ్పిహెచ్ఎస్ కనగర్తి, జి శ్రీనివాస్ ప్రిన్సిపల్ మోడల్ స్కూల్, కే జ్యోతి కేజీబీవీ స్కూల్ ఓదెల, మరియు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.